# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం । 16 । మే । 2025 ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం పేజీలు : 6




- ఇసుక రీచ్ ల పేరుతో దారుణ దోపిడి
- ఉపాధ్యాయుల నుండి కోట్లు గుంజేశాడు
- వివాదాల రీచ్ మాటున దోపిడి కుతంత్రం
- నిండా మునిగిన ఆంధ్రా పంతుళ్లు
- ఎమ్మెల్యే దగ్గర గోడు వెళ్లబుచ్చుకున్న టీచర్లు
- గురువులకు గుండు గీసిన అసత్యవాది



# కోట్లు కొల్లగొట్టేశారు

## రూ. 4కోట్లు గుంజేశాడు

**అడ్డగోలుదారుల్లో ఇసుక రీచ్ లను కైవసం చేసుకునే క్రమంలో ఆంధ్రాకు చెందిన ఓ కాంట్రాక్టర్ కోట్లలో కొల్లగొట్టిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది.. ఇసుక వ్యాపారాల్లో లాభాలు గడించవచ్చునని నమ్మబలికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయుల నుండి సదరు కాంట్రాక్టర్ రూ. 4కోట్లకు పైగా పెట్టుబడి రూపంలో దోచుకున్న వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. బాధిత ఉపాధ్యాయులు తెలంగాణకు చెందిన ఓ ఎమ్మెల్యేను ఆశ్రయించి తమ గోడు వెల్లబుచ్చుకోవడంతో కాంట్రాక్టర్ గుట్టు రట్టయింది**

### ■ ఆంధ్రా కాంట్రాక్టర్ అరాచకం

➢ **భద్రాద్రిన్యూస్ ములుగు జిల్లా :**
ములుగు జిల్లాలో ఓ వివాదాస్పద ఇసుక ఇసుక రీచ్ లో వాటాలు ఇస్తానంటూ ఆంద్రా ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ అదే ఆంద్రాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులను దారుణంగా మోసం మోసం చేశాడు. ఇసుకలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు దండుకోవచ్చునని సదరు ఉపాధ్యాయులను నమ్మించిన కాంట్రాక్టర్ వారి దగ్గర నుండి పెట్టుబడుల రూపంలో రూ. 4కోట్ల వరకు కైంకర్యం చేసినట్లుగా తెలుస్తోంది. అమాయకులైన ఉపాధ్యాయుల ఆశను ఆసరాగా చేసుకుని కోట్లు తీసుకున్న కాంట్రాక్టర్ వారికి మొఖం చూపించకుండా తిరుగుతూ ఉండడంతో ఉపాధ్యాయులకు అనుమానాలు వచ్చాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఓ వివాదాస్పద ఇసుక ర్యాంపులో వాటాలు ఇస్తానని కోట్లు కొల్లగొట్టిన కాంట్రాక్టర్ ప్రస్తుతం చిక్కడు దొరకడు అన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో ఉపాధ్యాయుల డబ్బులకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పడింది దీంతో పాపం పంతులు తెలంగాణలోని ఓ ఎమ్మెల్యేను ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో కాంట్రాక్టర్ చేసిన కోట్ల దోపిడీ వెలుగు చూసింది వివాదాస్పదమైన ఇసుక రీచ్ కు సంబంధించిన సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న కాంట్రాక్టర్ అదే ఇసుక ర్యాంపు పేరుతో ఉపాధ్యాయుల నుండి కోట్లు కోట్లు దండుకోవడం వివాదాస్పదంగా మారుతుంది. ఈ వ్యవహారంలో పాపం ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందనే చెప్పాలి. తమకు న్యాయం చేయాల్సిందిగా ఎమ్మెల్యేని వేడుకుంటున్న ఉపాధ్యాయులు అవసరమైతే పోలీస్ శాఖ ఉన్నతాధికారి దృష్టికి సైతం విషయాన్ని తీసుకెళ్లాలని ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.







# నిర్వహణ లేమితో అధ్వాన్నంగా కొత్తగూడెం ప్రగతి మైదాన్



**కొత్తగూడెం అర్బన్, మే 15 (భద్రాద్రిన్యూస్):**–కొత్తగూడెం పట్టణంలో క్రీడలు నిర్వహించేందుకు ఒకప్పుడు ప్రకాశం స్టేడియం మాత్రమే ఉండేది. ఆ స్టేడియం సింగరేణి సంస్థ అధీనంలో ఉండేది. విస్తరిస్తున్న పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా కారణంగా స్టేడియం సరిపోయేది కాదు. ఇక పట్టణలోని రామవరంలో ఉన్న సాధన స్టేడియం ఆ ప్రాంతానికే పరిమితమైంది. దీంతో ఈ విషయాన్ని గమనించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారులకు మరొక స్టేడియం అవసరమని భావించి రాజీవ్ పార్క్ సమీపాన ఉన్న సుమారు ఏడు ఎకరాల స్థలాన్ని చదును చేసి 'ప్రగతి మైదాన్' గా నామకరణం చేసి ఒక స్టేడియంగా తయారు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. స్టేడియంలో మౌలిక వసతుల కల్పనకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులను విడుదల చేసింది. కానీ వాటిని సక్రమంగా వినియోగించకుండా, అడ్డగోడులుగా ఖర్చు చేసి, జేబులు నింపుకుని పాడి ఆవుగా మారుస్తున్నారు కాంట్రాక్టర్లు, అధికారులు. నిర్వహణ లేమితో కొత్తగూడెం ప్రగతి మైదాన్ అస్తవ్యస్థంగా తయారైంది.

### కోట్ల రూపాయల నిధుల ఖర్చు


పట్టణ ప్రగతి నిధుల ద్వారా ప్రగతి మైదాన్‌కు నిధులను కేటాయించారు. ప్రగతి మైదాన్‌లో టెన్నిస్ కోర్టు నిర్మాణానికి రూ.50 లక్షలు, బాస్కెట్ బాల్ కోర్టుకు రూ.15 లక్షలు, వాకింగ్ ట్రాక్‌కు రూ.20 లక్షలు, బెంచీలు, మొక్కలకు రూ.5 లక్షలు, ప్రహరీకి రూ.50 లక్షలు, రాజీవ్ పార్కులో ఫట్సాల్ కోర్టుకు రూ.50 లక్షలు ఇలా సుమారు రూ.1.70 కోట్లు వెచ్చించి పనులు చేపట్టారు. మైదానం మధ్యలో సింథటిక్ వాకింగ్ ట్రాక్ అంటూ రూ.20లక్షలు కేటాయించారు. ఏమైందో ఏమో కానీ సగం పనులు చేపట్టాక మధ్యలోనే నిలిపేశారు. దీంతో మైదానం అస్తవ్యస్థంగా తయారైంది. మధ్యలోనే పనులు నిలిపివేయడంతో వాకింగ్, రన్నింగ్ చేసేందుకు వీలు లేకుండా పోయింది. పనులు మధ్యలో ఆపడం వల్ల కంకర తేలి వాకర్స్ కు, రన్నర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మధ్యలో నిలిపివేసిన వాకింగ్ ట్రాక్ లెవెల్ చేసేందుకు సింగరేణి అధికారులతో మాట్లాడి చుట్టూ లెవెల్ చేసేందుకు ఎర్రమట్టితో నింపాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో మున్సిపల్ అధికారులు ఎర్రమట్టిని వేసి లెవెల్ చేసే ప్రయత్నం చేశారు. కానీ ఆ పనిని సగంలోనే నిలిపివేశారు. సుమారు 150 లారీల ఎర్రమట్టిని నింపాల్సి ఉండగా 70 లారీల మట్టినే తీసుకువచ్చి పోసి



మ..మ.. అనిపించారు. దీంతో మైదానం అంతా ఎగుడుదిగుడుగా మట్టిదిబ్బలుగా మారిపోయింది. క్రీడాకారులు మరింత ఇబ్బందులుపడుతున్నారు.

### మళ్లీ వాకింగ్ ట్రాక్ పనులు

తొలుత రూ.20 లక్షల నిధులతో స్టేడియం మధ్యలో సింథటిక్ వాకింగ్ ట్రాక్ మొదలుపెట్టి మధ్యలోనే వదిలివేసి చిత్తడిచిత్తడిగా చేశారు. మళ్లీ ఇప్పుడు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు తమ జేబులు నింపుకునేందుకా అన్నట్లు మరో ప్లాన్ వేశారు. తాజాగా మరో రూ.20 లక్షల నిధులతో పనులు చేపట్టారు. మైదానం చుట్టు సింథటిక్ ట్రాక్ స్థానంలో మాములు వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. మధ్యలో నిలిపివేసిన సింథటిక్ వాకింగ్ ట్రాక్ పనుల సంగతి ఏంటని, మళ్లి వాకింగ్ ట్రాక్ అంటూ పనులు చేపట్టి ప్రజాధనం వృధా చేస్తున్నారని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను ఎప్పటికీ పూర్తి చేయకుండా చేసిన పనులనే చేస్తూ ప్రగతి మైదానాన్ని జేబులు నింపే పాడి ఆవుగా మార్చుకుంటున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### టాయిలెట్లు అధ్వాన్నం

ప్రగతి మైదాన్‌లో పట్టణ ప్రగతి నిధులతో సుమారు రూ.5 లక్షలతో నిర్మించిన టాయిలెట్ల నిర్వహణ అధ్వాన్నంగా మారింది. వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రాక్టీస్ చేసేందుకు వచ్చేవారు మూత్ర విసర్జన చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారు. టాయిలెట్ల తలుపులు విరిగిపోగా, నీటి కనెక్షన్ పైపులు పగిలిపోయాయి. ప్రస్తుతం వేసవి శిక్షణ శిబిరం సైతం ఈ మైదానంలో నిర్వహించడంతో చిన్నారులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రగతి మైదాన్ పనులు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రగతిమైదాన్‌లో జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనుల గురించి మున్సిపల్ కమిషనర్ కోడూరు సుజాతను వివరణ కోరగా మైదానంలో జరుగుతున్న పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తానని, టాయిలెట్ల సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత అందరి బాధ్యత



**సిరిసిల్ల, మే 15 (భద్రాద్రి న్యూస్):** పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. యూనిసెఫ్, స్వచభారత్ సమన్వయంతో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం అనే అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, డీఆర్డీఓ శేషాద్రి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు. పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కలించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు. ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో సామూహిక ఇంకుడు గుంతలు, పైప్ కంపోస్ట్ పద్ధతులు, విజయగాథలపై సిరిసిల్ల స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సురేష్ వివరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్బీఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**పెద్దపల్లిటౌన్, మే 15 (భద్రాద్రి న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య ఆరోగ్య సిబ్బందిని సూచించారు. గురువారం జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హెూమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెం టల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌం టర్, 2డి ఎకోరూం, వివిధ ఓపి రూమ్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు జర గాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ పెంచాలని సూచిం చారు. ఆసుపత్రిలో రోగుల వీలుగా రెండు మూడు ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ఎంవో డాక్టర్ విజయ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**- మత పెద్దలతో ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



**కొత్తగూడెం అర్బన్, మే15 (భద్రాద్రిన్యూస్ ):-**
శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు.జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం ఏఎస్పీ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత



వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.వచ్చే నెల జరగబోయే బక్రీద్ పండుగ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ట్రాఫిక్ ఎస్సై తిరుపతి మరియు భద్రాచలంలోని మత పెద్దలు పాల్గొన్నారు.



# అందాల పోటీలను పెట్టి అభివృద్ధిని ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు

**- ముఖ్యమంత్రితో పాటు మంత్రులు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
**- అక్షరజ్ఞానం దేవతని అవమానపరిచారు**
**- క్షమాపణ తో పాటు రాజీనామా చేయాలి**
**- విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ధ్వజం**

**చుంచుపల్లి మే15 (భద్రాద్రిన్యూస్ ):-**
కోటానుకోట్ల ప్రజల ఆకాంక్షల నెరవేర్చి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణను సాధించుకొని ప్రజల అభివృద్ధికి సాంస్కృతికి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ పార్టీ అందాల పోటీలను పెట్టి రాష్ట్ర అభివృద్ధితోపాటు ఆత్మ గౌరవానికి మాయని మచ్చ తెచ్చారని అందాల పోటీల్లో పాల్గొన్న విదేశీ వనిత కాళ్ళను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించటం కాంగ్రెస్ పార్టీ బానిస మనస్తత్వం ప్రదర్శించిందని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు స్వచ్ఛందంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు. అందాల పోటీలను పెట్టి తెలంగాణ పరువును గంగలో ముంచారని ఇటలీ దేశస్తురాలు సోనియాగాంధీ ఉండబట్టే ఇలాంటి అందాల పోటీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ఆరోపించారు. ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసి అందాల భామల పోటీలను పెట్టి అన్నదాతను విస్మరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధిలో గుండు సున్నా అని ఆరోపించారు. సింగరేణిలో కార్మికుల ఆదాయ పన్ను ఒక్కొక్కరికి 30 లక్షలు వడ్డీ కడతామన్న కాంగ్రెస్ పార్టీ మాట కూడా మరిచిపోయిందని ఎద్దేవా చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని ప్రతి కార్మికులకు ఇస్తానన్న 250 గజాల స్థలాన్ని నేటి వరకు ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సరస్వతి పుష్కరాల పేరిట వెలసిన ఫ్లెక్సీలను చూస్తుంటేనే అక్షరజ్ఞానానీకీ ఆరాధ్య దైవమైన సాక్షాత్తు సరస్వతి దేవి ఫ్లెక్సీలను మంత్రుల కాళ్ళ కింద పెట్టడం సరస్వతి దేవిని అవమానించినట్లే కదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో మంత్రులు కొండా సురేఖ సీతక్క శ్రీధర్ రెడ్డిలు బె షరతుగా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు తొగరు రాజశేఖర్, మధు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**- జిల్లా పోలీసులందరికీ ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**







**కొత్తగూడెం అర్బన్ , మే15 (భద్రాద్రిన్యూస్ ):-**
జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు మరియు పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువార%శీ% తమ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని, భవిష్యత్తు లో నీటి కొరతను అధిగమించవచ్చని ఈ సందర్బంగా ఎస్పీ తెలియజేసారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలందరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో మరియు పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

# భద్రాద్రి జిల్లా మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



**కొత్తగూడెం అర్బన్, మే 15 ( భద్రాద్రి న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సమాఖ్య నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎస్.సుజాత, కార్యదర్శిగా కె.సునిత, కోశాధికారిగా కె.సౌజన్య ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి జిల్లా డి.ఆర్.డి.ఓ. విద్య చందన హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. జిల్లా బ్యాంక్ లింకేజీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని, ఎన్పీఏను కూడా తగ్గించటం జరిగిందన్నారు. ఈ విషయమై మంత్రి సీతక్క, సెర్ప్ సి.ఈ.ఓ. సైతం అవార్డు అందజేసినట్లు చెప్పారు. ప్రభుత్వం, సెర్ప్ ఇస్తున్న రుణాలను మహిళా గ్రూప్ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఐ.బి.సెర్ప్ వసంత సేనా, అదనపు డి.ఆర్.డి.ఓ, డి.పి.ఎం.లు , మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా ని సందర్శించిన

# మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ చెన్నై బృందం





**కొత్తగూడెం సింగరేణి, మే15( భద్రాద్రిన్యూస్ ):-**
కొత్తగూడెం ఏరియాని గురువారం డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ , క్లైమెట్ చేంజ్, చెన్నై వారి బృందంతో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు. అనంతరం పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ ఇరువురు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మైన్ నందు బొగ్గు ఉత్పత్తి , రవాణాకు సంబంధించిన వివరాలను వివరించారు. అలాగే మైన్ నందు బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును వివరించారు. తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మ్యాన్ రైటింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్, కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ మరియు క్లైమెట్ చేంజ్, చెన్నై వారితో పాటు డాక్టర్ జి.త్రినాధ్ కుమార్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్) , ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, హైద్రాబాద్, ఎన్విరాన్మెంట్ ఫ్ర అడ్వైసర్ ఫారెస్ట్రీ ఎం.సి.పార్జిన్, ఐఎఫ్ఎస్( రిటైర్డ్ పిసిసిఎఫ్), వరంగల్ సర్కిల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డి.భీమా నాయక్, ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సిద్దార్ధ్ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం యు.కోటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు, జిఎం (ఎస్టేట్స్) ఎన్. రాధకృష్ణ, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, ఫారెస్ట్ ఆఫీసర్ హరినారాయణ, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, పద్మావతి ఖని సంక్షేమ అధికారి షకీల్, సర్వే ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : అఖిలపక్షం

**అశ్వారావుపేట, మే15 (భద్రాద్రి న్యూస్):-**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ,కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలు మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులను తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లు కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో అమలు ఐదు సంవత్సరాలయింది.ఇప్పుడు వాటి అమలు చేసి కార్మికులకు పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నది. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమాలకి కోతలు పెట్టింది. సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ కొత్త సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్లు రైతులు ప్రకటించింది. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోకపోవడం ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చి ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానము వెనక్కి నెట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 25 చేయాలని నిర్ణయించాయి.ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిషన్ మోర్చా ఎస్ కే యం సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ నేపథ్యంలో అఖిలపక్షంలో భాగమైన అశ్వరావుపేటలోని అన్ని పార్టీల నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అందరూ ఏకమై పాల్గొని విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన ఐదు శాతంగా ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70% ఆదాయం పోగుపడగా, 50 శాతం ప్రజల వద్ద కేవలం 3 శాతం మాత్రమే ఉండి రోజు గడవడమే కష్టంగా మారింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 70 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లింది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తున్నారు. 12 గంటల పనిని చట్టబడటం చేస్తున్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తున్నారు. కావున అఖిలపక్ష పార్టీలు, సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు ఉద్యోగులందరూ ఏకమై ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సయ్యద్ సలీం,గన్నిన రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, కూన చిన్నారావు. సిపిఐ ఎంఎల్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్, ఏఐటియుసి నాయకులు పటాన్ జలాల్,సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, నరసింహారావు,సిపిఐ పట్టణ నాయకులు నూకవరపు విజయకాంత్, జోగిరాజు,జక్కం బలరాం, షేక్ సైదా, శ్రీను,కార్మిక సంఘాల నాయకులు రహమత్,మోర్తజ మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు సేవా మార్గంలో

# వైద్యం అందించాలి

### డిఎస్పీ రెహమాన్

### - ట్రాఫిక్ బారికేడ్లను ప్రారంభించిన డిఎస్పీ

### - 20బారికేడ్లను అందించిన ఆదిత్య న్యూరో గ్యాస్ట్రో ఆసుపత్రి

**భద్రాద్రి కొత్తగూడెం , మే 15 (భద్రాద్రిన్యూస్ ):-**





సేవా మార్గంలో పేదలకు సామాన్య ప్రజలకు వైద్యాన్ని అందించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో ఆసుపత్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ కొత్తగూడెం వారికి 20 బారిఖేడ్లను అందజేశారు. ఈ బారికేట్లను డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ప్రారంభించి కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులకు అందించారు. అనంతరం ఆయన ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లు దేవి రెడ్డి ప్రసూన డాక్టర్ షిండే లను అభినందించారు. న్యూరో మరియు గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించి పూర్తి సమయం ఉండే డాక్టర్లు కొత్తగూడెంలో అందుబాటులో ఉండడం విశేషమని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చుట్టుపక్కల ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలు కావున పేదలు ఎక్కువగా ఉంటారు వారందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , హాస్పిటల్ యాజమాన్యం మారుతి, మణి, సతీష్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే మానవతా విలువలు నేర్పించాలి

### – మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం అర్బన్, మే 15 ( భద్రాద్రి న్యూస్ ):** తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు సంస్కారంతో పాటు మంచిని, మానవతా విలువలను నేర్పాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. గురువారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు... ప్రతి ముస్లిం స్త్రీ, పురుషుడు తప్పనిసరిగా జ్ఞానాన్ని ఆర్జించాలని ప్రవక్త ముహమ్మద్ తెలిపారన్నారు. చదువు అంటే డిగ్రీ పట్టా, మార్కుల పత్రం కాదని, చదువు చక్కని సంస్కారం, ఉత్తమ నైతిక విలువలు కలిగిన మంచి మనిషిగా జీవించే మార్గం చూపాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా తల్లిదండ్రులను, జ్ఞానాన్ని నేర్పే గురువులను గౌరవించడం నేర్చుకోవాలి అన్నారు. పూర్వం గురుకులాల్లో ఉత్తమ కుటుంబ విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించడం నేర్పేవారని, నేడు విద్య వ్యాపార వస్తువుగా మారిపోయిందని, మంచి నడవడిక నేర్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ వేసవి శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి, విద్యార్థులకు నైతిక విలువలు బోధించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, ముర్తజా పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ తనిఖీలు
# భారీగా పట్టుబడిన ఎండు గంజాయి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 15 ( భద్రాద్రి న్యూస్ ):** డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, హైదరాబాద్ శానవాజ్ కాసిం, ఐపీఎస్, ఇచ్చిన డ్రగ్స్ రహిత తెలంగాణ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా భద్రాచలం పట్టణంలోని ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం వాహన తనిఖీలు చేస్తుండగా 9 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి... విజయవాడకు చెందిన పెదసనగంటి ప్రణీత్, షేక్ ఖలీషా లు స్కూటీ మీద ఒరిస్సా లోని చిత్రకొండ నుండి 9 కేజీల ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వారి వద్ద ఎండు గంజాయి తో పాటు ఒక సెల్ ఫోన్, స్కూటీ ని స్వాధీనం చేసుకున్నారు. వారి పై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలం తరలించినట్టు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 5 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి, నాటు సారా, డ్రగ్స్ గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుళ్లు



సుధీర్, హనుమంతరావు, విజయ్ కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. తిరుపతి గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ను అభినందించారు.

# 24 మీటర్ల లోతు గోయి - ఇంకుడు గుంతా?





**కొత్తగూడెం అర్బన్, మే 15 ( భద్రాద్రి న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐటీసీ (ఆల్ ఇండియా టెక్నికల్ కౌన్సిల్) వారి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ రూ.2 కోట్ల నిధులతో నూతన హాస్టల్ నిర్మాణంతో పాటు కళాశాల ముఖద్వారం నుండి కళాశాల లోపల వరకు సుమారు 400 మీటర్ల పొడవుతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు. గుత్తేదారుడు రోడ్డుకు ఇరువైపులా పోయవలసిన సైడ్ బారామ్స్ ఉపయోగించవలసిన మట్టిని బయట నుండి తీసుకు రావాలి. కాగా అనుమతులు లేకుండా కళాశాల ఆవరణలో సెలవు దినాన్ని చూసుకుని 24 మీటర్ల లోతు గోతిని తవ్వి రోడ్డుకి ఇరువైపులా మట్టిని పోశాడు. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. వర్షాకాలంలో ఎవరైనా విద్యార్థులు ఆదమరిచి అటువైపు వెళ్లి అందులో పడిపోతే ప్రాణపాయం తప్పదు అంటున్నారు లెక్చరర్స్. తను చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోనేందుకు ఇంకుడుగుంత అనే పేరు పెట్టి బుకాయిస్తు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలలో ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి. దీనికి ఎటు చూసినా మీటర్ పొడవు వెడల్పు లోతు ఉండేలా మార్గదర్శకాలు జారీ చేశారు. మరి ఇంత లోతు ఎందుకు తవ్వినట్లు. సైడ్ బారామ్స్ వాడే మట్టికి బిల్లు తీసుకోడా? భవిష్యత్‌లో ప్రమాదాలు జరిగితే దానికి బాధ్యులు ఎవరు? భవిష్యత్‌లో ప్రమాదాలు జరగవద్దంటే కాంట్రాక్టర్ తీసిన గోతిని వెంటనే పూడ్చాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై డిఈ నాగేశ్వర చారిని వివరణ కోరగా, విషయం తన దృష్టికి రాలేదని, పూర్తిస్థాయి విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చిరుంజీవికి ..దాత సాయం.

**- ఆపదలో ఆదుకున్న చిన్న పిల్లల వైద్యులు.**

**- పెద్ద మనస్సుతో సాయం అందించిన చలసాని ఝాన్సీ.**



**ఖమ్మం ప్రతినిధి ,మే 15 (భద్రాద్రి న్యూస్):-** ఖమ్మం ముస్తఫా నగర్ లో హోం గార్డుగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ రఫీకి ఇద్దరు సంతానం. ఒక కుమార్తె , కుమారుడు ఉన్నారు. కుమారుడు మహ్మద్ అయాన్ కు చిన్ననాటి నుంచి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. వయస్సు పెరిగిన తర్వాత గుండెకు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుందని డాక్టర్లు తెలిపారు. అయాన్ ప్రస్తుతం మూడేళ్ల వయస్సుకు వచ్చాడు. అతనికి శస్త్రచికిత్స అత్యవసరమని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అందుకు గాను రూ.4 లక్షల వరకు వైద్య ఖర్చు అవుతుందని తెలిపారు. హోం గార్డుగా విధులు నిర్వర్తించే రఫీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో దాతల సాయం




కోరాడు. ప్రముఖ న్యూస్ ఛానల్ లో పని చేస్తున్న ఖదీర్ ని ఆశ్రయించాడు. ఖదీర్ కు ఆప్తమిత్రులైన చిన్న పిల్లల వైద్యులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు ను సంప్రదించాడు. డా. కేవి కృష్ణ రావు హైదరాబాద్ లోని వైద్యులతో మాట్లాడి ఫీజు , ట్రీట్మెంట్ విషయంలో చొరవ తీసుకున్నారు. డా. కూరపాటి ప్రదీప్ కుమార్ కు కుటుంబ సంబంధాలు కలిగిన చలసాని ఝాన్సీ కుమార్తె -అల్లుడు వంశీ - సుప్రజల ద్వారా చిరంజీవి అయాన్ కు జరిగిన గుండె శస్త్ర చికిత్సకు లక్ష రూపాయల సాయం అందించి, అయాన్ ను దీవించారు. మనిషి మనిషికి ఉపయోగ పడాలని ఝాన్సీ అభిప్రాయ పడ్డారు. పక్షులు , జంతువులు తమ జాతికి సహాయం చేసుకుంటున్నట్లుగా , మానవ జాతి పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. వైద్యులు , జర్నలిస్టు సమక్షంలో లక్ష రూపాయల నగదును మహ్మద్ అయాన్ తండ్రి మహ్మద్ రఫీకి అందించారు. ఈ కార్యక్రమంలో డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు , జర్నలిస్ట్ ఖదీర్ , చలసాని ఝాన్సీ , మంగా తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న
# మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం ప్రతినిధి ,మే 15 (భద్రాద్రి న్యూస్):-**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు - లింగమ్మ ల కుమారుడైన సాయి - సుక్కమ్మ ( కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మాదాసు కోటయ్య, నాగమణి ల కుమార్తె) ల కు జరిగిన క్రైస్తవ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని, వివాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మనసారా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఎంత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు,బాదావత్ నాగరాజు తొండల ముత్తయ్య అనంతుల శ్రీను, వేముల బుచ్చిబాబు కొమ్మిని అప్పారావు, పల్లె ఉపేందర్ జలగం వెంకటేష్ ఆవుల వెంకన్న, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్, మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు



భద్రాద్రి న్యూస్
Follow :
@bhadradrinews
శుక్రవారం
16 । మే । 2025
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

# మాదాసు ఇందు వివాహానికి రూ.25,000/- ఆర్థిక సహాయంఅందించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ,మే 15 (భద్రాద్రి న్యూస్):-**
స్థానిక 46 డివిజన్ జూబ్లీ పురలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాదాసు ఇందు వివాహం మే 16న జరగనున్న సందర్భంగా తల్లిదండ్రులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారికి అండగా నిలిచి వివాహానికి వారు స్టీల్ సామాన్లు, పూజా సామాగ్రి , వారి పిలుపుమేరకు వారి మిత్ర బృందం మంగ రవి టెంట్ హౌస్ సామాన్లు లెల్లల ప్రవీణ్ గారు 5000/- రూపాయలు చీర సతీష్ 5000/- రూపాయలు పవన్ 3000/- రూపాయలు వెరసి మొత్తం %=౦%.25000/- వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పిలుపుమేరకు సాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ఎటువంటి సమస్య ఎదురైన ఒక కుటుంబ సభ్యుడిగా ధైర్యాన్ని కల్పిస్తూ, తమలో ఒకరిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ రజ్జి, కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్న, శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య , గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కన్నం రమేష్, నాయకులు కాటం యాదయ్య, బాల్దె నాగేశ్వరరావు, అచ్చిని వెంకటేశ్వర్లు, చిందం సైదులు, మాలిగా గౌరీ శంకర్, ఊటుకూరి ఆంజనేయులు, భైరోజు సంతోష్, బచ్చ సాయికుమార్, తంగళ్ళపల్లి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు

- 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం... ఆరుగురిపై కేసు నమోదు
- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి



**ఖమ్మం ప్రతినిధి, మే 15 (భద్రాద్రి న్యూస్):-**
నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిన్జీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపూరం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖ?నపూరం హవేలీ,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఆనాధికార చిట్టిలు, అక్రమ ఫైనాన్స్ /గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

- పీస్ కమిటీ మీటింగ్ లో
పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



**పాల్వంచ, మే 15 భద్రాద్రి న్యూస్:**
శాంతియుత వాతావరణంలో మతపరమైన పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా డిఎస్పి సతీష్ కుమార్ పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. వచ్చేనెల జరగబోయే బక్రీద్ పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిఎస్పి సతీష్ కుమార్ ఆదేశించారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో పాల్వంచ ఇన్స్పెక్టర్ కే సతీష్, పాల్వంచ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. సుమన్, మత పెద్దలు పాల్గొన్నారు.

# 18న నెల నెలా ... వెన్నెల

**ఖమ్మం ప్రతినిధి, మే 15 (భద్రాద్రి న్యూస్ ):-**
ఖమ్మం భక్త రాందాసు కళాక్షేత్రంలో ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు 94వ నెల నెలా.. వెన్నెల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కే దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల కార్యక్రమాలలో భాగంగా బి వి కే క్రియేషన్స్ కాకినాడ వారి "తితిక్ష" నాటిక ప్రదర్శన ఉంటుందని మరియు స్థానిక కళాకారుల కళారూపాలు ఉంటాయని ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధులుగా ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు,ప్రముఖ వ్యాపారులు వంగవీటి నవీన్, ప్రముఖ న్యాయవాది కొండపల్లి జగన్ మోహన్ రావు తదితరులు హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమానికి ఖమ్మం ప్రముఖులు, ప్రేక్షకులు, కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.




# విద్యుత్ షాక్ తో యువతి మృతి



**అన్నపురెడ్డిపల్లి, మే 15 (భద్రాద్రి న్యూస్):** మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ప్రభుత్వ సొసైటీలో వడ్లు తూర్పాల పోసేందుకు వెళ్లి ఇఅఎఅఈరోజు ఉదయం ప్రమాదవశాత్తు తూర్పాల యంత్రానికి కరెంటు రావడంతో షాక్ తగిలి అబ్బుగూడెంకు చెందిన మామిడి రెమ్మల్య(20) మృతిచెందింది. ఆమెతో పాటు మరో మహిళకు విద్యుత్ షాక్ తగలడంతో చెయ్యి కాలిపోగా, మరొకరికి షాక్ తగిలి సొమ్మసిల్లిపోవడంతో ఇద్దరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలు తల్లి, తండ్రి లేని అనాథ. బాధ్యతా రాహిత్యంతో సొసైటీ వారు చేసిన ఈ పనితో నిండు ప్రాణం పోయింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

*- శాసనమండలి చైర్మన గుత్తా సుఖేందర్‌రెడ్డి*



**నల్లగొండ, మే 15 (భద్రాద్రి న్యూస్):**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని శాసనమండలి చైర్మన గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కా ర్యక్రమంలో 37 మందికి సీ ఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సంవత్సరానికి సుమారు రూ.1000 కోట్లకు పైన నిధులు మం జూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇది నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.